బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం..

అత్తాపూర్: డివిజన్ తేజస్వీనీనగర్ కాలనీలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటువేసి ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. నాయకులు మిద్దెల సురేందర్ రెడ్డి, సురేష్‌రెడ్డి, ఏనుగుల మధురెడ్డి, పీఎం రెడ్డి, శేఖర్, శ్రీధర్ రెడ్డి, శివారెడ్డి తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

బండ్లగూడ: నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నాల్గోసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 18,19వ డివిజన్‌లలో బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ఇంటింటికి వెళ్లి కలిశారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించి బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని కోరారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యేదేనన్నారు. పీఏసీఎస్ చైర్మన్ రాందాస్‌ముదిరాజ్, బీఆర్‌ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు గోకరి సురేష్‌గౌడ్, కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, అస్లాంబిన్ అబ్దుల్లా, నాయకులు వెంకట్‌రెడ్డి, సుమన్‌గౌడ్, పాండు, సయ్యద్ ఖాజా, అంతారం నరేష్, సుందర్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

మారుతినగర్, రాంబాగ్ బస్తీలో..

రాజేంద్రనగర్: అత్తాపూర్ డివిజన్ పరిధిలోని మారుతినగర్, రాంబాగ్ తదితర బస్తీల్లో రాజేంద్రనగర్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ప్రకాష్‌గౌడ్‌కు ఓటువేసి గెలిపించాలని బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేసి ప్రకాష్‌గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వనం శ్రీరాంరెడ్డి, సీహెచ్.అమరేందర్, శేఖర్, రమేశ్, నర్సింగ్, దుర్గాదాస్, కొమ్ము నర్సింహ, సత్తయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌యాదవ్ తదితరులున్నారు.

ఇందిరానగర్‌లో..

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ ప్రాంతంలో ఇందిరానగర్‌లో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీనియర్ నాయకులు అనుముల జాన్‌పాల్, యాదమ్మ, రాపోలు సత్తయ్య, సాయి మల్లిక్, సాయిగౌడ్, నరేష్ యాదవ్, కోరని రవీందర్, వీర్లపల్లి నవీన్, బండ్ల నరేందర్, దేవేందర్, సత్యనారాయణగౌడ్, రాజు గౌడ్, రఘు ముదిరాజ్, రజనీకాంత్‌గౌడ్, పచ్చ శ్రీనివాస్, గోపాల్ ముదిరాజ్, సుమలత, సుజాత గౌడ్, జనార్దన్, వసంత, అండాలు, చంద్రకళ, రజియా, కళమ్మ, రాణి, శ్రీవర్ధన్ రెడ్డి, దేవదాస్, పట్నం నరేశ్, గిరి, మహేందర్, సురేశ్, వడ్లకొండ మహేష్, ప్రశాంత్, శ్రీనివాస్, కమల్ కుమార్ తదితరులున్నారు.

కరపత్రాల పంపిణీ..

బండ్లగూడ: ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు మరోసారి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్‌లోని మారుతీనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఎంతో అభివృద్ధి చేశారని, బీఆర్‌ఎస్‌తోనే బండ్లగూడ జాగీర్ అభివృద్ధి చెందిందన్నారు. కార్పొరేటర్ సంతోషిరాజిరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు పెంటయ్య, సదానంద్‌గౌడ్, దశరథ్ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌తో డివిజన్ అభివృద్ధి

మైలార్‌దేవ్‌పల్లి: అభివృద్ధిలో ముందుకు సాగుతున్న బీఆర్‌ఎస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్‌గౌడ్ ప్రజలను కోరారు. బుధవారం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌దాస్‌గౌడ్ మాట్లాడుతూ.. డివిజన్ అభివృద్ధి కేవలం బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను నాల్గోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ,రఘుయాదవ్, యంజాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ల ఇంటింటి ప్రచారం

శంషాబాద్ : పట్టణంలో బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు ఆయా వార్డులో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మరోసారి గెలిపించేందుకు ముమ్మరంగా ప్రచారం చేపడుతున్నారు. 18వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, 6వ వార్డులో కౌన్సిలర్ వై. కుమార్, 11 వార్డులో కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్‌గౌడ్, 9 వార్డులో కౌన్సిలర్ చెన్నం అశోక్, 17 వార్డులో కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, 4వ వార్డులో జహంగీర్‌ఖాన్ విస్తృతంగా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. నాల్గోసారి భారీ మెజార్టీ రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యర్థి పార్టీలు చిత్తుకావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

అత్తాపూర్: అత్తాపూర్ కాంతారెడ్డినగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ.. ప్రచారం నిర్వహించారు. నాయకులు కోలన్ సుధాకర్‌రెడ్డి, గొండి ప్రవీణ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కె.సుధాకర్, కొండకళ్ల నరేందర్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, ఖాలీద్, రవీందర్, నర్సింగ్ రావు, ప్రవీణ్‌రెడ్డి, బండారి రమేష్, సుధాకర్ రెడ్డి, మహేందర్, వనం మధు, సుధాన్ రెడ్డి తదితరులున్నారు.

శంషాబాద్‌లో..

శంషాబాద్: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడకలాంటిదేనని పీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం పట్టణంలోని వివిధ వార్డులో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్‌యాదవ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఇవ్వనున్న ఆరు గ్యారంటీలను ప్రజలు విశ్వసిస్తున్నారని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ నేతలు పిట్టల యాదయ్య, అరవింద్, శంషుద్దీన్, నజీర్, జక్కుభాయ్, అలీమ్, శ్రీధర్‌యాదవ్, భీమ్‌రావు, అఖిల్ పటేల్, కొంకరరాజు, రాచమల్ల జగన్, రమేష్, ప్రవీణ్‌కుమార్, పెద్ద గండు శ్రీధర్ తదితరులున్నారు.

ఉమ్రాకు బయలుదేరిన యాత్రికులు



ఉమ్రా యాత్రకు బయలుదేరిన యాత్రికులు

శంషాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన సుమారు 100 మంది యాత్రికులు బుధవారం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఉమ్రాయాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. యాత్రను అల్‌మిజాన్ సంస్థ నిర్వాహకులు ఫయాజ్ అలీ పర్యవేక్షిస్తున్నారు.

నామినేషన్ ఉపసంహరణ

అత్తాపూర్: రాజేంద్రనగర్ నియోజవర్గంలో స్వతంత్ర అభ్యర్థి తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నట్లు రాజేంద్రనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లయ్య తెలిపారు. మొత్తం నియోజకవర్గంలో 26 మంది అభ్యర్థులుండగా.. బుధవారం స్వతంత్ర అభ్యర్థి సాధిక్ బిన్ యూసుఫ్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నాడన్నారు. ప్రస్తుతం 25 మంది ఎన్నికల బరిలో ఉన్నారని వివరించారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర శానిటేషన్ జవాన్లు, డ్రైవర్ల అటెండెన్స్‌ను తనిఖీ చేశారు. బుధవారం ఉదయం 5 గంటలకు తనిఖీ చేసిన ఆయన సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. కాళీమందిర్ రోడ్డు స్వీపింగ్ పనులు పరిశీలించి వారితో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు, సలహాలు అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి రోడ్డు వెంట చెత్త కుప్పలు ఉండొద్దని వాటిని రోజువారీగా తొలగించాలన్నారు. జవాన్లు రోజు 'డోర్ టూ డోర్' ఆటోల చెత్తసేకరణను విధిగా సేకరించి రోడ్లపైకి చెత్త రాకుండా చూడాలని ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు, శానిటరీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై మురుగు



చందానగర్‌లో మురుగునీటిలో నడవలేక ఇబ్బందిపడుతున్న పాదచారి

హఫీజ్‌పేట్ : చందానగర్, మదీనాగూడ ప్రధాన రోడ్లపై నెలల తరబడి పారుతున్న డ్రైనేజీతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు.చందానగర్ డివిజన్ పరిధి జాతీయ రహదారిపై మ్యాన్ హోల్ పొంగిపోర్లుతుంది. ముంబాయి జాతీయ రహదారి విస్తరణతో నాలాలు ఎక్కడికక్కడ మూసుకుపోవడంతో మురుగు రోడ్లపై పారుతుంది. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణనగర్ ప్రధాన రోడ్డుపై కూడా ఇదే సమస్య. నాలా కల్వర్టు పనుల్లో ఆలస్యంతో వ్యాపార సముదాయాల ముందు మురుగునీరు పారుతుండడంతో దుకాణదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. నాలా విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

రోడ్డుపై వెళ్లాలంటే దుర్గంధం...

చందానగర్ ప్రధాన రోడ్డుపై వెళ్లాలంటే మురుగునీటి నుంచే వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిసరాలు దుర్వాసన వెదజల్లుతున్నాయి. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– సలీం, శాంతినగర్



హఫీజ్‌పేట్ డివిజన్ మదీనాగూడ వద్ద..

కాంగ్రెస్‌లోకి చేరికలు

అత్తాపూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని రాజేంద్రనగర్ కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పదేళ్ల పాలనలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పార్టీలో దాదాపు 200 మందికి ఆయన కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. నాయకులు గొండి ప్రవీన్‌రెడ్డి, ఎం .గోవర్ధన్ రెడ్డి, రమేశ్ బండారి, రవీందర్, కె.సుధాకర్‌రెడ్డి, కొండకళ్ల నగేందర్ రెడ్డి, రవీందర్‌గౌడ్, ఖాలీద్, సుధాకర్‌రెడ్డి, మహేందర్, వనం మధు, సుధాన్‌రెడ్డి తదితరులున్నారు.

నిత్య దీపారాధన

రాయదుర్గం: కార్తీకమాసాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో నిత్య దీపారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నెల రోజుల పాటు పెద్ద ఎత్తున ఆలయంలో దీపాలను వెలిగిస్తున్నారు. కార్తీక మాసం మొత్తం నిత్య దీపారాధన జరుగుతుందని ఆలయ మేనేజింగ్ ట్రస్టీ వాసిరెడ్డి పార్వతి తెలిపారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత



గౌలిపురా: తప్పిపోయిన బాలుడిని భవానీనగర్ పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. తలాబ్‌కట్టాకు చెందిన ఫైజల్ హుస్సేన్ (3) మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తప్పిపోయాడు. అనంతరం కుటుంబ సభ్యులకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భవానీనగర్ ఇన్‌స్పెక్టర్ ఎం.రవీందర్, ఎస్సై దామోదర్, క్రైమ్ సిబ్బంది స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బాలుడి ఆచూకీ కోసం వెతకగా షాజహాన్ హోటల్ సమీపంలో తప్పిపోయిన బాలుడు కనిపించాడు. దీంతో బాలున్ని పోలీసులు స్టేషన్‌కు తరలించి కుటుంబసభ్యులను పిలిపించి వారికి అప్పగించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



అంజ సురేష్ మృతదేహం

మైలార్‌దేవ్‌పల్లి: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్సై నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్ ప్రాంతానికి చెందిన అంజ సురేష్(49) లోకయుక్త డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. రోజువారీ విధుల్లో భాగంగా బుధవారం తపాలాలను తీసుకుని చంద్రాయణగుట్టకు మైలార్‌దేవ్‌పల్లి కల్లు కంపౌండ్ ప్రధాన రహదారి గుండా ప్రభుత్వ ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో వెనుక నుంచి కారులో వస్తున్న నవీన్‌కుమార్ అతి వేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సురేష్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిర్లక్ష్యంగా కారు నడిపిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆకట్టుకున్న పేరిణి నృత్యం

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ ఆధ్వర్యంలో పేరిణి నాట్య గురు శిష్య పరంపర కార్యక్రమాన్ని బుధవారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేరిణి నృత్య కళాకారుల నాట్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రంలో పుట్టి ప్రపంచ వ్యాప్తంగా పేరిణిని విస్తరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం పలువురు నాట్యగురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు ఆచార్య పాండురంగారావు, రచయిత్రి సుందరంవల్లి శ్రీదేవి, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళాకృష్ణ, సంస్థ వ్యవస్థాపకులు గజ్జెల నవ్యజ, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నృత్యగురువులను సన్మానిస్తున్న మామిడి హరికృష్ణ తదితరులు

నేడు మరోసారి పరిశీలించనున్న నిపుణుల బృందం

నాంపల్లి: బజార్‌ఘాట్‌లోని బాలాజీ అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్ని ప్రమాదం ఘటనపై జేఎన్టీయూ నిపుణుల బృందం సమర్పించాల్సిన నివేదిక మరింత ఆలస్యం కానుంది. సోమవారం బజార్‌ఘాట్‌లోని బాలాజీ అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం సంభవించి తొమ్మిది మంది సజీవ దహనమైన ఘటన పాఠకులకు తెలిసిందే. అగ్ని ప్రమాదానికి గురైన అపార్ట్‌మెంట్‌ను కూల్చివేయాలా? వద్దా..! అనే అంశంపై జీహెచ్‌ఎంసీ అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ఇందులో భాగంగానే అపార్ట్‌మెంట్‌ను పరిశీలించి తగు నివేదికను అందజేయాలని కోరుతూ జేఎన్టీయూకు వెంటనే లేఖను రాసింది. జీహెచ్‌ఎంసీ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని మంగళవారం సాయంత్రం బజార్‌ఘాట్‌లోని అపార్ట్‌మెంట్‌ను జేఎన్టీయూ బృందం పరిశీలించింది. మెహిదీపట్నం సర్కిల్–12 సిటీ ప్లానర్ రంజిత్ కుమార్ నేతృత్వంలో జేఎన్టీయూకు చెందిన ఐదుగురు సభ్యుల బృందం సుమారు గంటసేపు అపార్ట్‌మెంట్‌ను పూర్తిగా పరిశీలన చేసి బుధవారం నివేదికను సమర్పిస్తామని చెప్పింది. అయితే నివేదిక కోసం జీహెచ్‌ఎంసీ అధికారులు ఎదురు చూసినా జేఎన్టీయూ నుంచి ఎలాంటి నివేదిక అందలేదు. పైగా మరోసారి అపార్ట్‌మెంట్‌ను పరిశీలించాలని జేఎన్టీయూ నిపుణుల బృందం జీహెచ్‌ఎంసీ అధికారులకు బుధవారం సాయంత్రం ఒక సందేశాన్ని పంపింది. దీంతో గురువారం మరోసారి బజార్‌ఘాట్‌కు జేఎన్టీయూ నిపుణుల బృందం రానుంది.

నాంపల్లిలో మరో అగ్ని ప్రమాదం

నాంపల్లి: నాంపల్లిలో మరో అగ్ని ప్రమాదం సంభవించింది. బుధవారం తెల్లవారుజామున ఏక్‌మినార్ మసీదు సమీపంలోని అనీసుల్ గుర్బా అనాథ శరణాలయం పక్కన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న గూడ్స్ ఆటోలో నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కొందరు యువకులు అప్రమత్తమై అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. వెంటనే వచ్చిన ఫైరింజన్ సాయంతో మంటలను అదుపులోనికి తెచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. పక్కనే మైనార్టీలకు చెందిన విద్యార్థి వసతి గృహం, ప్రైవేట్ హోటల్ ఉన్నాయి. సోమవారం బజార్‌ఘాట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 9 మంది మృతి చెందారు. ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ ఘటన మరువక ముందే ఈ ప్రమాదం జరగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

Format C-1

for candidate to publish in News Papers , T.V

DECLARATION ABOUT CRIMINAL CASES:

(As per the Judgement dated 25th September 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Drs. Vs Union of India & Anr).

Name of address of Candidate : **THOKALA SRINIVAS REDDY,** S/o. THOKALA SRISAILAM REDDY, Aged about 32 years, R/o. H.No. 8-1-168/1, Pragathi Colony, Mailardevpally, Rajendranagar Mandal, Rangareddy District, Telangana State.

Name of Political party : **BARATIYA JANATA PARTY**

Name of Election : **Legislative Assembly Election (MLA)**

*Name of Constituency : **RAJENDRANAGAR CONSTITUENCY - 51**

I, **THOKALA SRINIVAS REDDY** a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

S. No.	Pending Criminal Cases			Details about cases of conviction of criminal offences	
	Name of Court	Case No. and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & date (s) of order (s)	Description of offence(s) & punishment imposed
1	XII AMM Rajendra Nagar	CC No.571/2019 **Pending**	Section 143, 341,188 of IPC During Election Rally	NIL	NIL
2	XII AMM Rajendra Nagar	CC No.586/2019 **Pending**	Section 188 of IPC, 21/76 CPA Alleged by police that conducting of padayathra at Mailardevpally	NIL	NIL
3	XI AMM, Rajendra Nagar	CC No.444/2019 **Pending**	Section 127(A) RPA & section 4 PDOPPOOPAA ACT Alleged by MPDO Shamshabad About pasting of pamphlets of election symbol During Election Campaign	NIL	NIL
4	I Addl CMM Nampally	CC No.13781/2021 **Pending**	Section 147,149, 427, 448 of IPC & 3 (PDPPA) Prevention Of Damage To Public Property Act For Conducting Dharna in GHMC Office	NIL	NIL
5	I Addl CMM Nampally	CC No.8711/2023 **Pending**	Section 143,147,152,188, 341,447,269 r/w 149 of IPC, 3 of Epidemic Diseases Act, 51(1)B of Disaster Management Act During Dharna	NIL	NIL
6	V AMM, Ranga Reddy, LB Nagar	CC No.3035/2022 **Pending**	Section 171C of IPC, 34A TS Excise Act During Election Campaign	NIL	NIL
7	XI AMM, Rajendra Nagar	CC No.1105/2020 **Pending**	Section 188 of IPC During Election Campaign	NIL	NIL
8	XI AMM, Rajendra Nagar	CC No.609/2019 **Pending**	Section 171-H, 188 of IPC For Distributing Pamphlets during Election	NIL	NIL
9	XI AMM, Rajendra Nagar	CC No.611 of 2019 **Pending**	Section 171-H, 188 of IPC For Distributing Pamphlets during Election	NIL	NIL

Sd/- **THOKALA SRINIVAS REDDY,** BARATIYA JANATA PARTY, RAJENDRANAGAR CONSTITUENCY - 51